## భారత సర్వోన్నత న్యాయస్థానం

3 డిసెంబర్, 1954న

## కెప్టెన్ గణపతి సింగ్ జి

## వర్సెస్

## ది స్టేట్ ఆఫ్ అజ్మీర్ మరియు ఇతరులు

**(మెహర్ చంద్ మహాజన్ ప్రధాన న్యాయమూర్తి., ముఖర్జీ, ఎస్. ఆర్ దాస్, వివియన్ బోస్, భగవతి, జగన్నాధదాస్ మరియు వెంకటరామ అయ్యర్ న్యాయమూర్తులు)**

*అజ్మీర్ చట్టాల నియంత్రణ, 1877 (1877 యొక్క Reg. III),సెక్షన్ 40-సంతలో పరిరక్షణ మరియు పారిశుద్ధ్య వ్యవస్థాపనకు సంబంధించిన నియమాలను రూపొందించడానికి ప్రధాన కమిషనర్కు అధికారం ఉంది——నియమం 1 యొక్క, మొదటి మూడు ఉప-నియమాల ప్రకారం, జిల్లా మేజిస్ట్రేట్ వారు జారీ చేసిన అనుమతి ప్రకారం దరఖాస్తుదారు సరైన పరిరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయగలరని,జిల్లా మేజిస్ట్రేట్ వారిని సంతృప్తి పరచాలి, లేని పక్షాన సంతను నిర్వహించడాన్ని నిషేధించబడినది నాల్గవ ఉప-నియమం సాధికారత ఎటువంటి కారణం చూపకుండా అనుమతిని రద్దు చేయడానికి జిల్లామేజిస్ట్రేట్ లేదా ముందుగా నోటీసు లేకుండా--ఉప-నియమం——ఇవి అధికారమునకు లోబడిన నియంత్రణల.*

సెక్షన్ 40 అజ్మీర్ చట్టాల నియంత్రణ, 1877 (1877 యొక్క Reg. III) ప్రధాన కమీషనరు ఇతర వాటితో పాటుగా క్రింది అధికారాలు కలిగి ఉంటారు.అవినియమాలను రూపొందించడానికి "................పరిరక్షణ యొక్క సరైన వ్యవస్థను ఏర్పాటు చేయడం,మరియు సంతలో పారిశుధ్యం..........................". రూపొందించిన,మొదటి 1వనియమం యొక్క మూడు ఉప-నియమాలు,ప్రధాన కమీషనరు, జిల్లా మేజిస్ట్రేట్ అనుమతి జారీ చేసినవి కాక, సంతను నిర్వహించడాన్ని నిషేధించబడినది. జిల్లా మేజిస్ట్రేట్ వారుఏదైనా అనుమతిని జారీ చేసే ముందు "తనను తాను సంతృప్తి పరచుకోవాలని" ఆదేశించింది.దరఖాస్తుదారుసరైనసంరక్షణ, పారిశుధ్యం వ్యవస్థను మరియు జాతరలో స్థిరమైన అప్రమత్తత గల" వ్యవస్థను ఏర్పాటు చేయగల స్థితిలో ఉండాలి.

నాల్గవ ఉప-నియమం ప్రకారం, జిల్లా మేజిస్ట్రేట్ వారు "ఎటువంటి కారణాలు చూపకుండా, అటువంటి అనుమతిని రద్దు చేయండం లేదా ఏదైనా ముందుగా నోటీసు ఇవ్వడం."

సంతను నిర్వహించడానికి అనుమతి కోసం అప్పీలుదారు దరఖాస్తును,జిల్లా మేజిస్ట్రేట్ వారు తిరస్కరించారు. కారణం ప్రైవేట్ వ్యక్తులకు రిన్ని అనుమతులు ఇవ్వబడవు అన్నారు.

నిబంధనల ప్రకారం అది ప్రధాన కమీషనర్ వారు చేయవలసినది జిల్లా మేజిస్ట్రేట్ వారు కాదు అని పేర్కొంది. ఎవరికైతే నియమాలు తయారు చేయుటకు ప్రధాన కమీషనర్కు అధికారం ఉన్నదో,ప్రధాన కమీషనరు మరొకరికి బదిలీ చేయుటకు ఎలాంటి అధికారము లేదని, మరియు తరువాతి వారు చేసిన నియమాలు అధికారపరిధికి లోబడి ఉండవు.

ఇంకా చెప్పాలంటే, "ఎటువంటి కారణం లేదా మునుపటి నోటీసు ఇవ్వకుండా" మంజూరు చేసిన అనుమతిని రద్దు చేయడానికి జిల్లా మేజిస్ట్రేట్ వారికి అధికారం ఇవ్వడం ద్వారా, రాజ్యాంగపరంగా సంరక్షించబడిన సంతలు నిర్వహించే పౌరుల హక్కును నిషేధించే అధికారాన్ని అతనికి ఇస్తుంది,అనే కారణం వల్ల కూడా నియమం న్యాయ విరుద్ధమని కూడా నిర్ణయించారు.

జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ద్వారా సంతను నిర్వహించడాన్ని రద్దు చేయబడినది. ఇది సరి అయినది కాదు,ఈ నియమాలను అనుసరించి, లేద చట్టాలు నిషేధాన్ని విధించడానికి,ఆ పనిని చేయగల అధికారం అతనికి లేదు.

జగన్నాధదాస్ జె.(దాస్ న్యాయమూర్తి ఏకీభవిస్తున్నాము):-

జిల్లా మేజిస్ట్రేట్ యొక్క ఆదేశాలను ఉల్లంఘించడం మంచిది కాదు:-

(i) ఈ నియమాలను అనుసరించి అర్జీని తిరస్కరించడానికి,ఆ అధికారం అతనికి లేదు.

(ii)స్థిరమైన ప్రభావం కల నియమాలను ఏర్పాటు చేయుటకు కారణం,నియంత్రణ ద్వారా జిల్లా మేజిస్ట్రేట్ వారు, అనుమతులు జారీ చెయ్యడం,మరియు ఇతర అధికారాలను అప్పగించడం, నియమాలను పొందుపరచు అధికారం,ఏ సెక్షను ఆశించినంత పలితమును ఇవ్వలేదు.

తాహిర్ హుస్సేన్ వర్సెస్డిస్ట్రిక్ట్ బోర్డ్, ముజఫర్ నగర్ (AIR 1954SC 630) సూచించబడింది.

**సివిల్ అప్పీల్ అధికార పరిధి:** సివిల్ అప్పీలు నెం. 43/ 1954 .

భారత రాజ్యాంగంలోని అధికరణ132(1) ప్రకారం అప్పీలు,అజ్మీర్లోని జ్యుడీషియల్ కమీషనర్ న్యాయస్థానం22 నవంబర్ 1952 నాటి తీర్పుఅండ్ ఉత్తర్వులునుండి మిస్లేనియస్ పిటిషను నం. 226 ఆఫ్ 1952.

అప్పీలుదారు కోసం,ఎన్. సి ఛటర్జీ (ఐ. ఎన్.ష్రాఫ్,అతనితో).

ప్రతివాదుల కోసం పోరస్ ఎ. మెహతా మరియు పి.జి. గోఖలే.

1954. డిసెంబర్ 3. మెహర్ చంద్ మహాజన్ సి.జె.,ముఖర్జీ, వివియన్ బోస్, భగవతి మరియు వెంకటరామ అయ్యర్ న్యాయమూర్తుల, యొక్క తీర్పును వెలువరించిన వారు బోస్ న్యాయమూర్తి. దాస్ మరియు జగన్నాధదాస్ న్యాయమూర్తుల యొక్క తీర్పును వెలువరించిన వారు జగన్నాధదాస్ న్యాయమూర్తి.

బోస్. న్యాయమూర్తి:-అప్పీలు దారు కార్వ నందు ఇస్తిమరార్దార్. అతని వాదన ప్రకారం,20సంవత్సరాలనుండి అతను తన ఎస్టేటు నందు పశువుల సంతను నిర్వహిస్తున్నారు. 8-1-1951న అజ్మీర్ రాష్ట్రంలోని పశువులు మరియు ఇతర జాతరల నియంత్రణ కోసం అజ్మీర్ ప్రధాన కమీషనర్ కొన్ని నియమాలను రూపొందించారు. అతను 1877 అజ్మీర్ చట్టాల నియంత్రణను (1877 యొక్క Reg III)లోని సెక్షన్లు40, మరియు 41 అనుసరించి దీన్ని చేయాలని భావించారు.సంతను నిర్వహించాలనుకునే వ్యక్తులు జిల్లా మేజిస్ట్రేట్ వారి నుండి అనుమతిని పొందాలనేది నియమాలలో ఒకటి. దీని ప్రకారం అప్పీలుదారు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఇకపై ప్రయివేటు వ్యక్తులకు అనుమతులు ఇవ్వకూడదనే కారణంతో దీనిని తిరస్కరించారు. తరువాత అప్పీలుదారు రాజ్యాంగంఅధికరణ 226 క్రింద జ్యుడీషియల్ కమీషనర్ వారి న్యాయస్థానం, అజ్మీరు,అప్పీలుదారు తన సంతను యధావిధిగా నిర్వహించుకునేందుకు సంబంధిత అధికారులను రిట్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.రాజ్యాంగం ప్రకారం తన ప్రాథమిక హక్కులు ఉల్లంఘించబడ్డాయని, అలాగే నియమాలను అనుసరించి చీఫ్ కమీషనర్ వారి నియంత్రణా చర్యలు అధికార పరిధికి లోబడి ఉండాలని ఆయన వాదించారు.

గౌరవ జ్యుడీషియల్ కమీషనర్ రిట్ జారీ చేయడానికి నిరాకరించారు కానీ కింది నిబంధనలలో రాజ్యాంగంలోని అధికరణ 132(1) ప్రకారం అప్పీలుచేయడానికి అనుమతి ఇచ్చారు:

"నిబంధనలు మరియు దాని క్రింద రూపొందించిన ఉప-చట్టాలు తన స్వంత భూమిలో పశువుల సంతను నిర్వహించడానికి అప్పీలుదారు యొక్క ప్రాథమిక హక్కుపై సహేతుకమైన పరిమితులు కలిగి ఉన్నాయా అనే ప్రశ్న రాజ్యాంగం యొక్క వివరణకు సంబంధించి చట్టానికి సంబంధించిన ముఖ్యమైన ప్రశ్న అని మేము అభిప్రాయపడుతున్నాము.

నియంత్రణ మరియు ఉప-చట్టాలు అధికార పరిధికి లోబడి, జిల్లా మేజిస్ట్రేట్ యొక్క చర్యలు చెల్లుబాటును గుర్తించుటకు అప్పీలు దారుని అనుమతించారు.సాధారణంగాసంత జరిగే భూమి అప్పీలు దారునికి చెందినదిగా అంగీకరించారు. అలా అయితే, అతనికిఅధికరణ19(1)(f) ప్రకారం ప్రాథమిక హక్కును కలిగి ఉన్నాడు.ఇది ఉప-నిబంధన (5) ద్వారా అనుమతించబడిన పద్ధతిలో మాత్రమే పరిమితులు విధించబడుతుంది.

వార్షిక ఉత్సవాన్ని నిర్వహించడం అనేది అధికరణ19 (1) (g )యొక్క అర్థంలో ఒక వృత్తి లేదా వ్యాపారం, కాబట్టి, అప్పీలుదారు తన భూమినందు ఆవృత్తిని కొనసాగించుట అతని ప్రాథమిక హక్కు.అది చట్టాల ద్వారా సాధారణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఆ హక్కుపై విధించే సహేతుకమైన పరిమితులను",ఉల్లంఘించదులేదా ఏదైనా చట్టం

“సంబంధిత-

(i) ప్రశ్నలో ఉన్న వృత్తి లేదా వ్యాపారాన్ని అభ్యసించడానికి లేదా కొనసాగించడానికి అవసరమైన వృత్తిపరమైన లేదా సాంకేతిక అర్హతలు. (అధికరణ 19(6) 1951లో సవరించబడింది).

1877 నాటి నియంత్రణ IIIలోని సెక్షన్లు 40 మరియు 41 మాత్రమే దీనికి సంబంధించిన ఏకైక చట్టం. సెక్షన్ 40 ప్రకారం, ఇతర విషయాలతోపాటు, దీనికి సంబందించిన నియమాలను రూపొందించడానికి ప్రధాన కమిషనర్కు అధికారం ఉంది-

"(ఎ) నిరంతర అప్రమత్తతో సంతను నిర్వహించడం,మరియు ఇతర పెద్ద బహిరంగ సభలలో సరైన పరిరక్షణ మరియు పారిశుద్ధ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం;

(బి) క్లాజు (a) నిబంధనలో పేర్కొన్న ప్రయోజనాల కోసం పన్నులు విధించడం,అందులో సూచించిన ఏదైనా సమావేశాలను కలిగి ఉన్న లేదా అందులో పేర్కొన్న సభల్లో ఎదో ఒక దానిలో చేరడం.

——-----------------------------------

(e)పశువుల నమోదు".

సెక్షన్ 41 కింది నిబంధనలలో జరిమానాలను అందిస్తుంది:

"ప్రధాన కమీషనర్, ఈ నియంత్రణ క్రింద ఏదైనా నియమాన్ని రూపొందించడంలో, దాని ఉల్లంఘనకు అనుబంధంగా, అటువంటి ఉల్లంఘన ద్వారా ఏదైనా ఇతర పరిణామాలు ఏర్పడిన, మేజిస్ట్రేట్ శిక్షను విధించవచ్చు. ఒక నెల కఠిన కారాగార శిక్ష లేదా సాధారణ జైలు శిక్ష లేదా రెండు వందల రూపాయల జరిమానా లేదా రెండూనూ ".

ఈ సెక్షన్లు మా ముందున్న వాదనలో జోక్యం చేసుకోలేదు అలాగే జ్యుడీషియల్ కమిషనర్కు పెట్టుకొన్న అభ్యర్థనలో ప్రతిపదించలేదు, కాబట్టి మేము ప్రధాన కమిషనర్ చేసిన నిబంధనలను మేము అనుమతిస్తున్నాము.

నియమం I యొక్క మొదటి మూడు ఉప-నియమాలు అనుమతులతో వ్యవహరిస్తాయి. వారు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన అనుమతి పత్రం కింద మినహా సంతను నిర్వహించడాన్ని నిషేధించారు., మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలు –

"ఏదైనా అనుమతి జారీ చేసే ముందు, దరఖాస్తుదారు సరైన పరిరక్షణ, పారిశుధ్యం మరియు సంతలో నిరంతరం అప్రమత్తతో ఉండే సరైన వ్యవస్థను ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నారని సంతృప్తి చెందాలి."

నాల్గవ ఉప-నియమం జిల్లా మేజిస్ట్రేట్కు

"ఏ విధమైన కారణాలను చూపకుండా లేదా ముందుగా నోటీసు ఇవ్వకుండా అటువంటి అనుమతిని రద్దు చేయడానికి" అధికారం ఇస్తుంది.

అప్పీలుదారు 9-7-1952న అనుమతి కోసం దరఖాస్తు చేసినప్పుడు జిల్లా మేజిస్ట్రేట్ ఇలా సమాధానమిచ్చారు:

"విధాన పరంగా సంతలు నిర్వహించడానికి అనుమతులు స్థానిక సంస్థలకు మాత్రమే జారీ చేయాలని నిర్ణయించబడింది,మరియు ప్రైవేట్ వ్యక్తులకు కాదు. కాబట్టి, సంతను నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతించలేమని చింతిస్తున్నాము.మరియుదయచేసి మీ ఆలోచనను విడిచిపెట్టవలసినదిగా కోరుచున్నాము."

మా అభిప్రాయం ప్రకారం, నియమాలు కనీసం రెండు అంశాలలో నియంత్రణకు లోబడి లేవు.నియంత్రణ క్రింద సంరక్షణ మరియు పారిశుద్ధ్య వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కావలసిన నియమాలను రూపొందించడానికి ప్రధాన కమిషనర్కు అధికారం ఇస్తుంది. అతను వ్యవస్థను ఉనికిలోకి తీసుకురావడం ద్వారా మరియు దానిని తన నియమాలలో చేర్చడం ద్వారా మాత్రమే చేయగలరు,తద్వారా వ్యవస్థ అంటే ఏమిటో సంబంధం ఉన్న వారంత తెలుసుకోవచ్చు మరియు దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయవచ్చు. అతను చేసిన పని ఏమిటంటే, జాతరను నిర్వహించాలనుకునే వ్యక్తులు "సరైన పరిరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నారా అని " చూడడానికి జిల్లా మేజిస్ట్రేట్వారికి వదిలిపెట్టబడినది. అయితే, దీని ప్రకారం, సరైన వ్యవస్థ ఏమిటో నిర్ణయించు వారెవరు: స్పష్టంగా జిల్లా మేజిస్ట్రేట్ వారు.అందువల్ల, వాస్తవానికి, నియమాలు జిల్లా మేజిస్ట్రేట్కు తన స్వంత వ్యవస్థను రూపొందించడానికి మరియు దానిని పాటించేలా చూడటానికి అధికారం కలిగిఉన్నారు.కానీనియంత్రణ అధికారాన్ని ప్రధాన కమిషనరుకు

అందించింది.జిల్లామేజిస్ట్రేట్ వారికి కాదు, కనుక ప్రధాన కమిషనరు వారు జిల్లా మేజిస్ట్రేట్ వారికి అధికారంను బదిలీచేయ్యడం అధికారికంగా చెల్లదు.

ఇంకా, నియమంI యొక్క నాల్గవ ఉప-నియమం ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్ "ఏ విధమైన కారణాలు చూపకుండా లేదా ముందుగా నోటీసు ఇవ్వకుండా" మంజూరు చేయబడిన అనుమతిని ఉపసంహరించుకునే అధికారం ఉన్నది.ఏదైనా ఈ సంపూర్ణ మరియు ఏకపక్ష అధికారం,విచక్షణతో నియంత్రించబడనిది కూడా అధికారికంగా చెల్లదు.సంతను నిర్వహించే వ్యక్తుల హక్కును నియంత్రణ చేస్తుంది.మరియు అవసరమైనది ఏదంటే, అలా చేసే వారు పరిరక్షణ మరియు పారిశుద్ధ్య అవసరాలకు తగిన బాధ్యతను కలిగి ఉండాలి; మరియు ఈ అవసరాలు ఏమిటో వారు తెలుసుకోవడం కోసం, ప్రధాన కమీషనర్ (వారికన్నా తక్కువ అధికారం ఉన్నవారు కాకుండా ) అవసరమైన వాటిని తెలిపే నియమాలసంపుటిని రూపొందించే అధికారం ఇవ్వబడుతుంది.నియంత్రణకు సంబంధించినంతవరకు వారు ఈ నిబంధనలను పాటించే స్థితిలో ఉన్నట్లయితే, వారు సంతను నిర్వహించే హక్కును ఏ చట్టం నిరోధించదు.ప్రధాన కమిషనర్ నియమాలను అనుసరించి,చట్టం మరియు రాజ్యాంగం అనుమతించిన వాటినే కాకుండా హామీనిచ్చే వాటినికూడా జిల్లా మేజిస్ట్రేట్వారు హక్కుతో ఏకపక్షంగా నిషేదించలేరు.

నిబంధన I యొక్క ఈ ఉప-నిబంధనలు అధికారపరిధికి లోబడి లేనందున, జిల్లా మేజిస్ట్రేట్ యొక్క ఉత్తర్వుల ప్రభావంతో సంతను నిర్వహించడాన్ని నిషేధిస్తుంది.ఏనిబంధనల సహాయం లేకుండా లేదా చెల్లుబడి అయ్యే చట్టం లేదా నిషేధం విధించడానికి, అతనికి అధికారం లేదు. *తాహిర్ హుస్సేన్ వర్సెస్ డిస్ట్రిక్ట్ బోర్డ్, ముజఫర్నగర్* (1) లోని ఈ న్యాయస్థానం నిర్ణయంతో ఈ విషయము అచ్చాదింపబడినది.

అప్పీలు అనుమతించబడుతుంది మరియు జ్యుడీషియల్ కమీషనర్ యొక్క ఉత్తర్వులు పక్కన పెట్టబడింది. పైన సూచించిన మేరకు నియమాలు చెల్లవని, మరియు 18-9-1952 నాటి జిల్లా మేజిస్ట్రేట్ వారి ఉత్తర్వును రద్దు చేస్తున్నాము. అయితే ఈ న్యాయస్థానంలో మేము కొనసాగించిన అంశం సరైన సమయంలో తీసుకోనందున మేము ఖర్చుల గురించి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేము.

జగన్నాథదాస్ న్యాయమూర్తి-స్థానిక సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, ప్రైవేట్ వ్యక్తులకు కాదని పశువుల సంత నిర్వహణకు అనుమతిని నిరాకరిస్తూ 1952 సెప్టెంబర్ 18న జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులు రెండు కారణాలు వల్ల సరైనదికాదు.

1. అతను ఈ విషయంలో అనుమతులను మంజూరు చేయడం లేదా తిరస్కరించడం అనే నిబంధనల ప్రకారం, దరఖాస్తుదారు సరైన పరిరక్షణ, పారిశుద్ధ్యం మరియు సంతలో నిరంతర అప్రమత్తత గల సరైన వ్యవస్థను ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నారని మరియు అలాంటి వాటికి సంబందించిన, తగినదని భావించే నియమ నిబంధనలు చేయి  అధికారం అతనికి ఉన్నది.కానీఅతను ఏ కారణంతో దరఖాస్తును అనుమతించారో అదే కారణంతో తిరస్కరించడానికి  అధికారం లేదు.

2. అనుమతి కోసం అడిగారు మరియు జిల్లా మేజిస్ట్రేట్ అనుమతిని ఇవ్వడానికి నిరాకరించిన నియమ నిబంధనలను రూపొందించే అధికారం అతని అధికార పరిధిలో లేవు. ఈ నియమాలు అజ్మీర్ చట్టాల నియంత్రణ, 1877లోని సెక్షన్ 40 మరియు 41 ద్వారా అందించబడిన అధికారాల ద్వారా రూపొందించబడ్డాయి. సెక్షన్ 40 " నిరంతర అప్రమత్తత, మరియు సరైన నిర్వహణ,మరియు ఇతర పెద్ద బహిరంగ సభలలో పరిరక్షణ మరియు పారిశుధ్యం". సరైన వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం నిబంధనలను రూపొందించడానికి అధికారం ఇస్తుంది.కానీరూపొందించిన వాస్తవ నియమాలు అమలులోకి వస్తాయి (1) జిల్లా మేజిస్ట్రేట్ అనుమతి పత్రం కింద తప్ప అలాంటి సంత

ఏదీ నిర్వహించరాదు, (2) అనుమతి పత్రాన్ని జారీ చేసే ముందు జిల్లా మేజిస్ట్రేట్ దరఖాస్తుదారుడు సరైన పరిరక్షణ, పారిశుద్ధ్యం మరియు సంతలో నిరంతర అప్రమత్తతో గల వ్యవస్థను ఏర్పాటు చేయగలడని అనిపించాలి.(3) అనుమతిని జారీ చేసేటప్పుడు జిల్లా మేజిస్ట్రేట్ తనకు సరిఅయినదని భావించే నిబంధనలు మరియు షరతులను విధించవచ్చు. ఈ నిబంధనల యొక్క నికర ప్రభావం కేవలం జిల్లా మేజిస్ట్రేట్ అనుమతిని జారీ చేయడం ద్వారా మరియు నిబంధనల ప్రకారం అతనికి ఇతర అధికారాలను అప్పగించడం ద్వారా నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేయడం. ఇవి పరిరక్షణ, పారిశుధ్యం మరియు నిరంతర అప్రమత్తత గల వ్యవస్థను కలిగి ఉండే నియమాలు అని చెప్పలేము.ఆవిధంగాఆశించిన ఫలితాలు నిబంధనలను రూపొందించడానికి అధికారమును ఇచ్చే సెక్షన్ యొక్క ఉద్దేశంలో లేదు. బాధ్యతాయుతమైన అధికారులు  అటువంటి పెద్ద సమావేశాలలో పారిశుధ్యం మరియు ఇతర ఏర్పాట్లను నియంత్రించే వ్యవస్థావిధానంలో ఒక పద్ధతి కావచ్చు.కానీ అది సహేతుకమైన రక్షణలతో నియంత్రణా వ్యవస్థను రూపొందించాలని ఉద్దేశించినట్లయితే, ఆవిధంగా నియమాలను రూపొందించే అధికారాన్ని,శాసన వ్యవస్థ ద్వారా తగిన భాషలో నియమాలను రూపొందించే అధికారంను తప్పనిసరిగా మంజూరు చేయాలి.

జిల్లామేజిస్ట్రేట్ వారు పై రెండు కారణాలు ద్వారా, ఇచ్చిన ఉత్తర్వలు ఆమోదయోగ్యముగా లేనందున,ఈ అప్పీలును పరిష్కరించడానికి ఇది సరిపోతుంది, మరియు అధికరణ19 ప్రకారం అప్పీలుదారు ప్రాథమిక హక్కులను కూడా ఇచ్చిన ఉత్తర్వులు ఉల్లంఘిస్తుందా అనే దానిపై ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయావలసిన అవసరము లేదు. తదనుగుణంగా అప్పీలు అనుమతించబడినది.

అప్పీల్ అనుమతించబడింది.

---